




తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

నల్లగొండ - సూర్యాపేట

యాదాద్రి భువనగిరి

NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI

సోమవారం, 21 అక్టోబర్ 2024


# ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాలి

## ప్రధాన రహదారిపై ధర్నాకు దిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

ఆత్మకూర్ ఎం అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి)
ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా వరికి బోనస్ ఇవ్వకుండా తెలంగాణ సబ్బండ సమాజానికి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిపక్షంలో ఉండి కెసిఆర్ ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోసిన రేవంత్ రెడ్డి ఈరోజు ప్రజలందరినీ మోసం చేసి మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా రైతులను మరియు తెలంగాణ సమాజాన్ని మోసం చేసి అరాచక పాలన సాగిస్తున్న రేవంత్ సర్కారుకి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎం

మిగతా 2లో..



## రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని నిరసన

**నేషనల్ హైవేపై ధర్నాకు దిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్**

మునగాల అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
ఈరోజు మునగాల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రైతులకు ఎకరానికి 15000 రూపాయల రైతు భరోసా ఇస్తామని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్

మిగతా 2లో..

# కులగణనకు కసరత్తు..

- 60 రోజుల్లో కుల గణన పూర్తి చేసేందుకు చర్యలు
- సిబ్బంది వివరాల సేకరణ 24నుంచి బహిరంగ విచారణ
- ఓటర్ జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే అన్ని వర్గాల కుటుంబాల వివరాల సేకరణ



బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కులగణనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు ఐక్యంగా ఉద్యమించి కుల గణన విషయంలో విజయం సాధించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చారు. కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడంతో ప్రభుత్వం కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో మార్గదర్శకాలు రూపొందించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. రెండు మూడు రోజుల్లో కుల గణనకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అధికారులు కులగణనకు కసరత్తు ప్రారంభించారు.

నిడమనూరు,అక్టోబర్ 20(ప్రజాజ్యోతి):
ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయగానే 60 రోజుల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. కులగణనకు ఎన్యుమరేటర్లు అవసరం. ఈ మేరకు జిల్లా అధికారులు ఎన్యుమరేటర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నారు. శాఖల వారీగా సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. బీసీ జనాభా ప్రకారం బిసి, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ ఇతర వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు వీలుగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అంతేకాకుండా సామాజిక స్థితిగతులు,

మిగతా 3లో..


## కృష్ణమ్మ పరవళ్లు..

**సాగర్ 20 గేట్లు ఎత్తి నీటి విడుదల...**

**-పర్యాటకుల సందడి..!**

నిడమనూరు,అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):
కృష్ణమ్మ సాగరం దిశగా పరుగులు పెడుతూ ప్రవహిస్తోంది. ఎగువ నుంచి వరద ఉధృతి పెరుగుతూ

మిగతా 2లో..





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ చైతన్య రెడ్డి**

ఆలేరు,అక్టోబర్20(ప్రజా జ్యోతి):
ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆలేరు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఆలేరు వ్యవసాయ మార్కెట్,మందనపల్లి లో ఆలేరు మార్కెట్ కమిటీ, ఎఫ్ పిఓ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విచ్చేసి ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి తో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ

మిగతా 2లో..

## పోచంపల్లి బ్యాంకు 2 జాతియ అవార్డులు కైవసం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి)
పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి రెండు జాతియ అవార్డులు కైవసం

మిగతా 2లో..





## స్వర్ణ గిరీష్యుడి కళ్యాణ మహోత్సవం

**కన్నులపండుగ గా జరిగిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరీషుడి కళ్యాణ మహోత్సవం**

**వైభవోపేతంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం**

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 20(ప్రజా జ్యోతి): శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయణం, శరత్ ఋతువు, ఆశ్వీయుజ మాసం ,కృష్ణ పక్షము,తదియ, ఆదివారము,

మిగతా 2లో..

# ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాలి

మొదటిపేజీ తరువాయి..

మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొంతం యాకోబ్ రెడ్డి,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి స్థానిక ఎంపీటీసీ యాస కవిత, మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నాగరాజు, మండల నాయకులు కాలే మల్లేష్, పరుశరాములు, మైసయ్య, అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి గాజుల వెంకన్న మేడి వెంకన్న విద్యార్థి నాయకులు గడ్డం సతీష్ మాధ నరేష్ మాద శ్రీధర్ లోడి ఉపేందర్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్ కుమార్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కోరే వెంకన్న, పాశం ప్రభాకర్ రెడ్డి, మాజీ రైతు కోఆర్డినేటర్ నాతి రాజు గౌడ్ మరియు అన్ని గ్రామాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు యువజన నాయకులు రైతులు కార్యకర్తలు.... పాల్గొన్నారు.



## రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని నిరసన

మొదటిపేజీ తరువాయి..

పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేక ంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామనిసూర్యాపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ జిల్లా మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.

వాన కాలంలో రైతులకు రావాల్సిన రైతుబంధు ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారని రైతులు ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం సీజన్ కు రైతుబంధులేదని చావు కబురు చల్లగా చెప్పారని వానాకాలం సీసన్ అయిపోయినా కూడా ఇప్పటివరకు రైతుబంధు వేయకపోవడం అమానుషమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులు కూలీలకు చెల్లింపులు చేయడం ఎరువులు విత్తనాలు మరియు వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను కొనుగోలు చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుబంధు విడుదల చేయాలని, విడుదల చేయని ఎడల రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ఉండి రైతాంగ ఉద్యమాలు మరింత ఉధృతం చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమిస్తామని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కేసీఆర్ ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోసిన రేవంత్ రెడ్డి ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలందరినీ మోసం చేసి మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా రైతులను మరియు తెలంగాణ సమాజాన్ని మోసం చేసి అరాచక పాలన సాగిస్తున్న రేవంత్ సర్కారికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్ ,పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్రెడ్డి, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి ,ఎల్పి రామయ్య, మరియు ఇతర వివిధ హోదాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంకు 2 జాతియ అవార్డులు కైవసం

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంది. బెస్ట్ క్రెడిట్ ఇన్షేటివ్ బెస్ట్ ఎన్ పి ఏ మేనేజ్మెంట్ ఈ అవార్డులను బ్యాంకు చైర్మన్ తడక రమేష్ సిఈఓ సీత శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా గడిచిన 10 సంవత్సరాలుగా పోచంపల్లి బ్యాంకు వం-సగా వివిధ విభాగాలలో జాతి అవార్డులు గెలుపొందుచున్నట్లు వారు తెలిపారు. 10 బ్రాంచ్ల ద్వారా సుమారు లక్ష మంది ఖాతాదారులు బ్యాంకింగ్ సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో మరిన్ని నూతన బ్రాంచ్ లు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, నేల హరిశంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఏల్ల స్వామి, బిట్టు భాస్కర్,మక్తాల నరసింహ, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణ గిరీష్యుడి కళ్యాణ మహెూత్సవం

మొదటిపేజీ తరువాయి..

చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం



అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.

10:30 నుండి 12:00 వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.

ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు భక్తుల పాలిట కొంగుబంగారమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారుతిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# కృష్ణమ్మ పరవళ్లు..

మొదటిపేజీ తరువాయి..

ఉంది. దీంతో నాగార్జునసాగర్ నుంచి దిగువన ఉన్న అన్ని ప్రాజెక్టుల బంధనాలు తెంచుకుని సాగరంలో కలిసేందుకు పోటెత్తుతూ ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణానదికి వరద ప్రవాహం పెరిగింది. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండడంతో నాగార్జునసాగర్ కు పెద్ద స్థాయిలో వరద వచ్చిచేరు తోంది. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 20 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువలకు వదులుతున్నారు. 20 గేట్లు 5 అడుగులు మేర పైకి ఎత్తి క్రస్ట్ గేట్ల ద్వారా 161380 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు.దీంతో సాగర్ ప్రాంతంలో అపురూప దృశ్యం కనులవిందు చేస్తోంది. ప్రస్తుతం సాగర్ కు ఇన్లో 1,89,123 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 20గేట్ల ద్వారా 1లక్ష61వేల 380 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులు. ఉంది ఇన్ ఫ్లో 1,89,123 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2,02,956 క్యూసెక్కులు ఎగువ నుంచి వరద ప్రవాహంలో హెచ్చు తగ్గులను బట్టి నీటి పారుదల శాఖ అధికారులు సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తడం, లేదా దించడం చేస్తున్నారు. సాగర్ గేట్లు ఎత్తడంతో ఆదివారం సెలవు కావడం వల్ల పర్యాటకుల సందడి పెరిగింది.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మొదటిపేజీ తరువాయి..

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని,కాంట లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన కొన్ని రోజుల్లోనే జమా కావాలని సంబంధించిన అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల క్షేమం కోసం రుణమాఫీ చేశారని,మహిళల కోసం ఉచిత బస్సు,500 లకు గ్యాస్ సిలిండర్ సౌకర్యం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నారని ,రానున్న కాలంలో ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను చేపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ,మార్కెట్ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ పచ్చిమట్ల మాదారు గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆలేరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు,పట్టణ అధ్యక్షుడు ఎజాజ్,మండలనాయకులు, కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,





పజాప్రతినిధులు, అధికారులు,రైతులు, పార్టీకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇవ్వనందుకు, ప్రజా ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

పాలక వీడు, అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమే-రకు పాలకీడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను, మేనిఫెస్టోలో



చెప్పిన హామీలను అమలు చేయకపోవడాన్ని, రైతు భరోసాని రైతులకు ఇవ్వకపోవడాన్ని ఖండిస్తూ పాలకీడు మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం ఏమిటని, టిఆర్ఎస్ 10000 ఇచ్చింది, మేము వచ్చాక 15000 ఇస్తామని చెప్పి కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత మాట తప్పడం ఏమిటని,దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని, ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణ రెడ్డి, పసుపులేటి సైదులు, కాటా కోటిరెడ్డి, పెద్దరపు లక్ష్మీనారాయణ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీ కొట్టిన డీసీఎం

**14 ఆవులు మృత్యువాత**

**ఒడిస్సా నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం**

నార్కట్ పల్లి అక్టోబర్ 20( ప్రజా జ్యోతి) నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి శివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఆగి ఉన్న బస్సును డీసీఎం వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం లో అక్రమంగా తరలిస్తున్న 14 ఆవులు మృతి చెందాయి. మరికొన్ని గాయపడ్డాయి. మిగతా వాటిని గోసంరక్షణ సమితికి అప్పగించారు. మొత్తం 30కి పైగా ఆవులను ఒడిశాకు అక్రమంగా తీసుకొస్తూ కబేలాలకు తరలిస్తున్నట్టు తెలుస్తుందని స్థానిక ఎస్సై డి. క్రాంతి కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు.



# కులగణనకు కసరత్తు..

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక పరిస్థితి తదితర విషయాలను కూడా అంచనా వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. మేరకు ఎంతమంది సిబ్బంది అవసరము జిల్లా స్థాయిలో అధికారులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో 29 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 2011 తర్వాత బీసీ జనాభా పెరిగింది. ఓసిలతో పోలిస్తే బీసీ జనాభా అధికంగా ఉంది. కుల గణన చేయడం ద్వారా పథకాల రూపకల్పనకు ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు కుల గణన ప్రామాణికం కానుంది. ఇది ఇలా ఉండగా 2011 జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కించారు. బీసీల లెక్కలను తేల్చలేదు. దశాబ్ద కాలంగా బీసీ సంఘాల నాయకులు పోరాటాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా బీసీ జనాభా లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. మార్గదర్శకాలు ప్రభుత్వము విడుదల చేయగానే ఎన్యుమరేటర్లు నియమించి ఇంటింటి సర్వే ప్రారంభించనున్నారు. అన్ని వర్గాల కుటుంబాల వివరాలు సేకరించనున్నట్లు బీసీ కమిషన్ స్పష్టం చేసింది. గడువులోగా సర్వే పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు బీసీ కమిషన్ కూడా కార్యాచరణను రూపొందిస్తుంది. ఈ సర్వేలో బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వర్గాల కుటుంబాల వివరాలను సేకరించేందుకు బీసీ కమిషన్ సిద్ధమవుతుంది. జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్ల పెంపు పలుకులాల గ్రూపుల్లో మార్పులు తదితర అంశాలపై ప్రభుత్వానికి సమగ్ర సిఫారసులతో నివేదికలు అందించేందుకు బీసీ కమిషన్ చర్యలు తీసుకుంటుంది.

సర్వే నిమిత్తం ప్రభుత్వము రూ .150కోట్లు కేటాయించింది. ఓటరు జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే చేపట్టాలని నిర్ణయించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేసేందుకు బీసీ కమిషన్ కార్యాచరణను సిద్ధం చేస్తుంది. సర్వే నిమిత్తం అవసరమైన యంత్రాంగం బీసీ కమిషన వద్ద లేకపోవడంతో ప్రణాళిక శాఖను నోడల్ విభాగంగా పేర్కొంది. ప్రభుత్వము ఆదేశాలతో ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వేకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10,000 మంది సూపర్వైజర్లు అవసరమని అంచనా వేశారు. ఒక్కొక్కరు రోజు కనీసం 15 నుండి 20 కుటుంబాల సర్వే చేస్తారని బిసి కమిషన్ పేర్కొంది. ప్రస్తుతము 54 రకాల వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. యాప్లు ఆన్లైన్లలో వివరాలు తీసుకోవాలని భావించిన సమగ్ర సర్వే చేసేందుకు కాగిత రూపంలో ఫారాన్ని ఎంపిక చేశారు. న్యాయ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. వివరాలను నమోదు చేశాక కుటుంబ సభ్యుల సంతకాలను తీసుకుంటారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే వివరాలన్నీ సర్వే పోర్టల్లో నమోదు చేస్తారు ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వేను పర్యవేక్షిస్తారు. కొన్ని కులాల గ్రూపులు మార్చాలని డిమాండ్ చేస్తుండడంతో బీసీ కమిషన్ పరిశీలిస్తుంది.

సమగ్ర కుటుంబ సర్వేతో వాస్తవాలు స్పష్టమవుతాయి. సంచార జాతుల కుటుంబాలకు సంబంధించి సర్వే విషయంలో కూడా బీసీ కమిషన్ ఆలోచన చేస్తుంది. ఈ నెల 24న పూర్వ 10 జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టి అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకునేందుకు కమిషన్ నిర్ణయించింది. ఈ మేరకు నోటిఫికేషనూడా జారీ చేయనుంది. బహిరంగ విచారణ అనంతరం సర్వేను ప్రారంభించి గడువులోగా ప్రభుత్వానికి బీసీ కమిషన్ నివేదిక ఇవ్వనుంది. ఏది ఏమైనా వనికి బీసీ కులగణనతో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 జనవరిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ వరకు కులగణన సర్వే కొన సాగనున్నందున ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం కష్ట సాధ్యం. ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగణన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.

## రైతు భరోసా వేస్తావా...రాజీనామా చేస్తావా

### - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్

తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 20, (ప్రజాజ్యోతి): రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇస్తావా లేక సీఎం సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా చెల్లించనందుకు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ అలవి గాని హామీలిస్తూ రైతులను మోసం చేసి ఈరోజు రైతు భరోసా నిధులు వేయకుండా రైతులను దగా చేసిన చేతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. చేతనైతే ఖరీఫ్ పంటకు రైతు భరోసా



రైతుబంధు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేవా సంగం నియోజకవర్గ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేతావత్ బిక్ష నాయక్, మేరావత్ హతిరం, యూత్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీను ముదిరాజ్, రామావత్ బాను రాథోడ్, నల్లబోతు శంకర్, ఇరిగి రవి, బగ్గు నాయక్, యల్లయ్య, బుచ్చి బాబు, అబ్బయ్య, గుండాల కృష్ణ , కోటి, నల్లబోతు కొండలు, తులసిరాం, నందా నాయక్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబానికి సాయం.. 25 వసంతాల ఆత్మీయ స్నేహం

### - 1998-99, 5వ తరగతి బ్యాచ్ విద్యార్థులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి) తమతో బాల్యంలో చదివిన స్నేహితులు నేడు భర్తలను కోల్పోయి కష్టాల్లో



ఉన్న స్నేహితులకి అండగా ఉండాలని తలచి చిరుసాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. భూదాన్ పోచంపల్లి పురపాలక పరిధిలోని ముక్తపుర్ గ్రామానికి చెందిన 1998-99, 5వ తరగతి బ్యాచ్ విద్యార్థులు వారంతా స్నేహితులు.. చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. పెద్దయ్యాకా తమ మైత్రిని మరువలేదు. ఇటీవల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 25 వసంతాల ఆత్మీయ సంబరాలు జరుపుకున్నారు. ఆరోజు చిన్ననాటి స్నేహితుల్లో కవిత, మంగ ఇద్దరు భర్తలను కోల్పోయారు అనే



వార్త తెలుసుకొని చాలా బాధపడ్డారు. కష్టాల్లో ఉన్న స్నేహితులకి అండగా ఉండాలని తలచి స్వయంగా వాళ్ల ఇళ్ల వద్దకు వెళ్లి ఒక్కొక్కరికి 11వేల ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ స్నేహితులు పాల్గొన్నారు.

## అన్నం తినేటోళ్ళమైతిమి అడిగే తీరాలె

### కాంగ్రెస్ ను కడిగే తీరాలె

నేరేడుచెర్ల అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)

స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం నందు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం బిఅర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా డీసీఎంస్ డైరెక్టర్



దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ గడ్డితినే సర్కారు గద్దెమీద ఉన్నది ...అన్నంపెట్టే రైతన్నను ఆగంబట్టిస్తున్నది కెసిఅర్ ఇచ్చిందానికన్నా సగం ఎక్కువిస్తానని జెప్పి అసలుకే ఎసరు పెట్టింది రైతుబంధు కాదు భరోసా అన్నది బంధూ లేదూ భరోసా లేదు బాజార్ల పడేసింది ఆగమాగం అడివడివి చేసిందేమీ లేదు నాస్తి చెప్పుకునేవే జాస్తి అన్నం తినేటోళ్ళమైతిమి అడిగే తీరాలె కాంగ్రెస్ ను కడిగే తీరాలె రైతుల పక్షం నిలిచే తీరాలె అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చేన్నబోయిన సైదులు, నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య యాదవ్, ఇంజమూరి రాములు, పల్లెపంగు నాగరాజు, ఇంజమూరి రాజేష్,ఆనంతు రాంబాబు, జక్కన్న,
చిట్యాల శ్రీను,సుందరయ్య,బుచ్చి రెడ్డి గుర్రం మార్కండేయ, కొప్పుల లక్ష్మి నారాయణ జెట్టి వెంకన్న, సైడిరెడ్డి,రామక్రిష్ణ, సైదిరెడ్డి, నాగార్జున, పోకబటత్తిని శేఖర్, కాశీ, భరత్, నందిపాటి గురవయ్య, బుడిగే సతీష్, నాగుల్ మీరా, అంబటి నాగయ్య, లావుడ్య శ్రీను నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నరు.

## చికిత్స పొందుతూ గురుకుల విద్యార్థిని మృతి

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో క్రిమి సంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ తొమ్మిదవ తరగతి విద్యార్థిని రూపావత్ శిరీష (15 ) చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. దామరచర్ల మండలం పీర్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సాత్ తండాకు చెందిన రూపావత్ సైదా నాయక్, స్వాతి దంపతుల కుమార్తె అయిన శిరీష మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుండగా ఇటీవల దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన బాలిక ను శుక్రవారం ఆమె తండ్రి పాఠశాలలో వదిలి వెళ్ళాడు. ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న పురుగుల మందు సేవించడంతో తీవ్ర అస్వస్థత కు గురికావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండ తరలించగా మృత్యువాత పడింది. చదువుకోవడం ఇష్టం లేక తమ కుమార్తె మానసిక ఆందోళనకు గురై ఈ అఘాయిత్యానికి పాల్పడిందని, ఆమె చావుకు తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరులు ఎవరు కారణం కాదంటూ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.

## ఎస్జీటీ గా ఎంపికైన సంధ్య ను సన్మానించిన మీసాల ఉపేందర్

పాలక వీడు, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి ):

పాలకవీడు మండల కేంద్రము నకు చెందిన మీసాల సంధ్య ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ 2024 ఫలితాలలో కష్టపడి చదివి ఎస్జీటీగా ఎంపికై విధులలో చేరిన సందర్భంగా ఆదివారం నాడు వారి స్వగృహంలో మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ సంధ్య గురవయ్య దంపతులను శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి అభినందించారు.అంకితభావంతో విధులు నిర్వర్తించి వృత్తి నైపుణ్యాలు పెంచుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.గ్రామ యువత సంధ్యను ఆదర్శంగా తీసుకుని ఉద్యోగాలు సాధించాలని కోరారు.



# కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బి ఆర్ఎస్ పార్టీ నిరసన.

## పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

నడిగూడెం, అక్టోబర్ 20, ప్రజా జ్యోతి:

కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ఆదేశాల మేరకు ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో గల బస్టాండ్ సెంటర్లో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా మండల కేంద్రాములో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు నీ రాజు చేసిన ఘనత కేసీఆర్ అని కరోనా కష్టకాలంలో కూడా రైతు బంధు ఆపని ఘనత కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. రైతులకి రైతు భరోసా సహాయం చేయక. రైతు రుణమాఫీ కూడా చేయక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రైతుల్ని కడుపులోపెట్టుకొని చూసుకున్నారు రేవంత్ సర్కార్ తప్పుడు హామీలతో అధికారంలోకీ వచ్చిందన్నారు. రైతన్నలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేసేదాకా ప్రజాక్షేత్రంలో బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తుంది.
కెసిఆర్ ఎప్పటికప్పుడు రైతులకు కావలసిన పథకాలను అడగకుండానే అందించారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి ఇప్పుడు ఖరీఫ్ కి రైతు భరోసా లేదు. రబికి కమిటీ నివేదిక ప్రకారం ఇస్తానటం చాలా సిగ్గుచేటు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ద్రోహం చేసింది అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. నడిగూడెం టిఆర్ఎస్ పార్టీ.మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆనంతుల ఆంజనేయులు.గార్ల పాటి శ్రీనివాస్ రెడ్డి.జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉద్యమకారులు ఆనంతుల మహేష్ గౌడ్.మాజీ జడ్పిటిసిమారుతిఉ



పేందర్,నడిగూడెం బి.ఆర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి. కాసాని సతీష్, రత్నవరం గ్రామ శాఖ అధ్యక్షులు. పోలంపల్లి వెంకన్న.తెల్లబెల్లి అధ్యక్షులు బడేటి శీను. వల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులునూకపంగు ఈదయ్య, మండల పార్టీఉపాధ్యక్షులు దున్న రవి, చాకిరాల మాజీ సర్పంచ్ యాతకుల. వీరస్వామి, కలకొండ పిచ్చయ్య, మైనార్టీ నాయకులు ఎస్కే జలీల్,ఎస్కే గౌస్, రఫీ, ఎస్కేజానీ,తంగేళ్ల లింగయ్య, బి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు అమరబోయిన సైదారావు, గునగుంట్ల లింగరాజు, గునగుంట్ల రమేష్, పోతురాజు, బుచ్చిరాజు. తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నాయకుల నిరసన

అనంతగిరి అక్టోబర్ 20( ప్రజా జ్యోతి)

రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టి కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు






ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు రైతు భరోసా అందించని తీరుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మండల కేంద్రం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో నినాదాలతో హోరెత్తించి నిరసన తెలిపారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను ఎండగడతామన్నారు. రైతులకు రైతుబందు వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వానాకాలం పంట కోతకు వచ్చిన రైతుబందు వేయకపోవడం విడ్డురంగా ఉందని రైతులను ఆదుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందన్నారు.కరెంటు కోతలు కుడా విపరీతంగా పెరిగిపోయి కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్ధం కానీ అయోమయ పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టడుతున్నారు. సంవత్సరానికి 15000/-లు రైతుబందు ఇస్తా అని అబద్దపు ప్రచారంతో హామీలిచ్చి గద్దెనెక్కి రైతులను మోసం చేసిన రేవంత్ అసమర్ధ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.చేతగాని పరిపాలనతో సంక్షేమ పథకాలు అమలు చేయని దద్దమ్మ ప్రభుత్వం అని మండిపడ్డారు. మండలం లో వరద ప్రభావిత గ్రామాలకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారికి వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, ప్రదానకార్యదర్శి గుగులోతు శ్రీనివాస్,సమన్వయ కమిటీ సభ్యులు పందిరి వీరయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,బాణావతు ప్రసాద్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా బోసు,ప్రచారకార్యదర్శి %ాణ% సైదా,బెల్లంకొండ ఏడుకొండలు,రాజమోహన్ రెడ్డి,లచ్చిరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,మన్నే హరిష్, పాపిరెడ్డి,సుంకర బిక్షం,రవి,హసన్,చార్లెష్, నాగేశ్వ రావు, కమాల్, యాకుబ్ పాషా, రామారావు, సైదులు, తులసిరామ్, అవినాష్,అజ్మీరా శ్రీను,కస్సు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి అక్టోబర్ 20( ప్రజా జ్యోతి)

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రైవేటు వ్యక్తులకు దాన్యం అమ్మకుండా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతులు దాన్యం విషయంలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు. కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు కేంద్రాలకు మొదటిగా ధాన్యం తెచ్చిన రైతులకు సీరియల్ ప్రకారంగా మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ హిమబిందు, వివిధ శాఖ అధికారులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, చుండూరి వెంకటేశ్వరరావు, దేగ కొండయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాయలమ్మ మృతి బాధాకరం

### గోపాల్ నాయక్, మీసాల ఉపేందర్

పాలక వీడు, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి ):
పాలకవీడు మండలంలోని నాగిరెడ్డిగూడెం ఆవాస గ్రామం బెట్టెగూడెం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద సైదులు తల్లి మంద రాయాలమ్మ మృతి చెందగా మాజీ ఎంపిపి భూక్యా



గోపాల్ నాయక్, మాజి ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ లు స్థానిక నాయకులతో కలిసి ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలమ్మ కుటుంబ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్గిరెడ్డి సైదిరెడ్డి , కసిరెడ్డి వెంకట్ రెడ్డి, పిడమర్తి ప్రేమ్ కుమార్,ముల్కలపల్లి శ్రీను, ఆరోను, ఇంజమూరు రాములు,ప్రవీణ్, సల్మాన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దు

రామన్నపేట అక్టోబర్ 20 ప్రజా జ్యోతిహా
రామన్నపేటలో కాలుష్యాన్ని వెదజల్లే, మా జీవితాలను బుగ్గిపాలు చేసే అంబుజా సిమెంట్ హాఫ్యాక్టరీని ఏర్పాటు చేయొద్దనిహా



స్థానికులుహారైల్వే స్టేషన్ లో కరపత్రాలు పంచుతూ మనిషికి మనిషి తోడుగా నిలుద్దాం సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకుందాంహారామన్నపేట ను కాపాడుకొనుటకు సిమెంట్ ఫ్యాక్టరీని తరిమికొడదాం. చిన్నచిన్న ఆశలకు పోవద్దు.. శ్వాసను శాశ్వతంగా వదిలేయొద్దు అంటూ ప్రతి ఒక్కరు మన ప్రాంతాన్ని కాపాడకోవటానికి ఏ త్యాగానికైనా వెనకాడేదిహాలేదు.

## చెట్టులో వెలసిన ఆంజనేయ రూపం.... ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ):
నేటికీ చిరంజీవిగా భక్తుల చేత పూజలు అందుకుంటున్న ఆంజనేయ స్వామి.. తన మహిమను చూపుతున్నాడా అన్నట్లుగా...స్వామి ప్రతిరూపం... చెట్టులో దర్శనమిస్తూ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచుతుంది... ఈ వింతను తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) ఆదివారం స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలోని చెట్టులో ఆంజనేయ స్వామి రూపాన్ని పోలిన ఆకారం దర్శనమిస్తుండటంతో, భక్తులంతా స్వామి మహత్యం గా అభివర్ణిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలి - మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

### మిర్యాలగూడ లో నిరసన ర్యాలీ

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ):
రైతు భరోసా నిధులు విడుదల చేయడం లో జాప్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మిర్యాలగూడ పట్టణములో ఆదివారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.పార్టీ కార్యాలయం నుంచి ప్రజాప్రతినిధులు, రైతులతో





కలిసి ర్యాలీగా వెళ్ళి స్థానిక రౌండ్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలానికి రైతు భరోసా లేదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న వరుస ద్రోహాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ రైతలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వానాకాలం రైతు భరోసా ను ఎగ్గొటటం ద్వారా రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిందని, స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఈ మేరకు ప్రకటన చేయడం దారుణం అని అన్నారు. ఎన్నికల సమయములో కేసీఆర్ చెప్పినట్లే రైతుబంధుకు రాం రాం చెప్పేశారని, రైతు భరోసా విధి విధానాల పేరుతో మొత్తం రైతుబంధును శాశ్వతంగా ఎగొట్టే ప్రయత్నం చేస్తున్నారని , అందులో భాగంగానే ఈ ఏడాది వర్షాకాలం పంటకు రైతు భరోసా కల్పించలేదన్నారు. సబ్ కమిటీ సూచనలు, విధి విధానాలు ఏమీ ఉండవు. ఇక రైతు భరోసా రద్దు అయినట్లే అని, రుణమాఫీ,500 అదనపు మద్దతు ధర, రైతు భరోసా, రైతుకూలీలు, కౌలు రౌతులకు ఆర్థిక సాయం ఇలా అన్ని ఎత్తేసి పనిలో కాంగ్రెస్ ఉందన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు కాంగ్రెస్ మోసాలను వివరించాల్సిన అవసరము ప్రతి కార్యకర్తకు ఉందనిఅన్నారు. వెంటనే రైతు బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్, వైస్ చైర్మన్ లు బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఉద్యమ నాయకులు ఆన్నబీమోజు నాగార్జున చారి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్, చిర్ర మల్లయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, మహిళా కార్యదర్శి కోదాటి రమా, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల అవస్థలు

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 20(ప్రజా జ్యోతి) బొమ్మలరామారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నిర్వీర్యమని అన్నారు.

ఎన్నికల్లో ప్రకటించినఆరు గ్యారంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ సంపూర్ణంగా అములు కాలేరని తెలిపారు . అధికారం కోసం రైతు భరోసా ఎకరానికి రూ. 15,000 ఇస్తామని మాయ మాటలు చెప్పి, తీరా గద్దెనెక్కాక రైతు భరోసాను పక్కనబెట్టి రోజుకో మాట మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్. ఈ వానాకాలం రైతు భరోసా లేదంటూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న రైతన్నల నిరసనలు. మండల చౌరస్తా దగ్గర ధర్నా , రైతు భరోసా ఇవ్వలేని చేతకాని రేవంత్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలుపుతున్న రైతులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ధర్నాలో పాల్గొన్న మండల్ పార్టీ వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ బాల నరసింహ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ సత్యనారాయణ పాచయ్య నాయక్ వెంకటేష్ చంద్రమౌళి భేద్య నాయక్ శ్రీధర్ భరత్ సతీష్ మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రాజాపేటలో టిఆర్ఎస్ పార్టీ ధర్నా....

రాజాపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్నదంటూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపులో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత ఆదేశాశాలతో రాజపేటలో జాతిపిత మహాత్మా గాంధీ చౌదరిస్తా దగ్గర ధర్నా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు వానాకాలం సంబంధించిన పెట్టుబడి సాయం రైతు బందును వెంటనే మంజూరి చేయాలని వారి ఖాతాలో డబ్బులు వేయాలని డిమాండ్ చేసారు . రైతులకు నాణ్యమైన కరెంటు సబ్సిడీ విత్తనాలు రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని అన్నారు . ఈ కార్యక్రమంలో రాజాపేట అధ్యక్షులు బెడిద వీరేశం, తాజా మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మాజీ సర్పంచి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, గుంటి కృష్ణ, లక్ష్మణ్ నాయక్, దేవ్లా నాయక్, కరీం, పుల్లయ్య, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్ ,బిల్ల కుదురు రాజు, కార్తీక్, నేరోళ్ల మల్లేష్, బాలరాజు, చెరుకు కనకయ్య, గుర్రం బాబు, గొల్లల రవి, భగత్ సింగ్, తాడూరి రవి, తుంగ అక్షయ్ గంధ మల్ల సురేష్, వరిమడ్ల బాలకృష్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రేవంత్ రెడ్డి విధానాలను పట్ల వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## రాజపేట మండలతెలంగాణ ఉద్యమకారుల సంఘం ఎన్నిక

రాజాపేట అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)
రాజపేట మండలం లోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఎన్నిక



ఆదివారం జరిగింది. మండల అధ్యక్షునిగా మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా పెంట సత్యనారాయణ, కోశాధికారిగా రంగ నరేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగి ర్తిరాజిరెడ్డి రామిడ్ల నరేందర్ ఎడ్ల సత్తిరెడ్డి కల్వకుంట్ల పోచయ్య నీల బిక్షపతి ఆకి రెడ్డి నర్సింహులు కాకల ఉపేందర్ మంచాల ప్రభు సందుల భాస్కర్ జెల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

రాజపేట అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
రాజాపేట మండలం కుర్రారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఆదివారం



ఎన్నుకున్నట్లు రాజాపేట మండల శాఖ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్ తెలిపారు,
కుర్రారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎర్రగుంట సుదర్శన్, ఉపాధ్యక్షులు గా వల్లూరి సుమన్, ప్రధాన కార్యదర్శి గా మేడి తరుణ్, సహాయ కార్యదర్శిగా వల్లూరి వంశీ ,కార్యదర్శిగా ఎర్రగుంట రాజ్ కుమార్, సలహాదారులుగా ఎర్రగుంట నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పాకాల ప్రేమ్ కుమార్, ఎర్రగుంట జశ్వంత్, మేడి ఆనంద్, సోలిపురం పవన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ , ఎర్రగుంట సంజీవులు, ఎర్రగుంట సునీల్, అర్జున్, యాదగిరి చందు, వరుణ్, నాగరాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల జిల్లా కమిటీలో యాదగిరి,గాయత్రి లకు చోటు

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ): తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా కమిటీలో మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, అవంతిపురం పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న పెసర యాదగిరి ముదిరాజ్, సోమిడి గాయత్రీలకు చోటు దక్కింది. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా యాదగిరి, జాయింట్ సెక్రటరీగా గాయత్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.



# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### – మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు

### కైరాళి పాఠశాలలో అవగాహన సదస్సు

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ):
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని కైరాళి పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్, మిర్యాలగూడ షి టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ ల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా నాశనం కావాలన్నా 9,10 తరగతులు ఒక మలుపు అన్నారు. విద్యార్థులు, యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడు తుందన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నా రు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుంచే తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదువుకోవాలని, చెడు మార్గంలో వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు, చెడు వ్యసనాలకు అలవాటు




పడకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులో షీ టీం ఎస్సై నరేష్, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, వడ్త్య వెంకట్ రామ్, ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తాజ్ బాబా, ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ, ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కైరేలి పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్, డాక్టర్ బాలాజీ, అడ్వకేట్లు జాకీర్, శ్రీధర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్లను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

సంస్థాన్ నారాయణపురం,
అక్టోబర్ 20, (ప్రజాజ్యోతి) : సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసి దేవతా విగ్రహాలను ధ్వంసం చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గరిష్ట శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. దేవాలయాల పై దాడులు చేసిన వారిని శిక్షించాలని బజరంగ్దళ్ కార్యకర్తలు నిరసన తెలిపే సమయంలో పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత హేయ-ంమైన చర్య అన్నారు. దేవతా విగ్రహాలను ధ్వంసం చేసే ఉగ్రవాదులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. హైదరాబాదులో ఇప్పటికే పలు దేవాలయాలపై ఉగ్రముఖులు దాడులు జరుగుతున్న పోలీసులు వారిని పట్టుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసి విగ్రహం కోసం చేసిన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి మండల అధ్యక్షుడు ఐతరాజు స్వామి, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ, ఉపాధ్యక్షులు రాచమల్ల ముత్యాలు,



సుర్వి రవి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇక పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయాలి

### విద్యార్థుల సంఖ్యను 300 నుంచి 3,000 మందికి పెంచాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బీసీ నేత లింగంగౌడ్ వినతి

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ):
పూలే విదేశీ విద్యా నిధికి నిధులు విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ



సందర్భంగా జాజుల మాట్లాడుతు విదేశాలలో చదువుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల రూపాయల చొప్పున విదేశీ విద్యా నిధి పథకం అమలు చేస్తుందని అది వస్తుందనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని గత రెండు సీజన్ ల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారే గాని ఆ తర్వాత వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మ జ్యోతిబాపూలే బిసి విదేశీ విద్యానిధి పథకానికి నిధుల విడుదల చేయాలని అర్హులైన వారి జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం జనవరి,ఆగస్టు మధ్యలో ఐదు వేల మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని, నెలలు గడుస్తున్న అభ్యర్థులను ఖరారు చేయడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పూలే విదేశీ విద్యా నిధికి సంవత్సరానికి 300 మంది విద్యార్థులను ఎంపిక చేస్తున్నారని ఆ సంఖ్యను 3,000 పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్, రవీందర్ పాల్గొన్నారు.

## కోళ్ల పందాలలో నలుగురు అరెస్ట్ ఒక్కరూ పరార్

నేరేడుచర్ల అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):
కోళ్ల పందాలలో నలుగురు అరెస్ట్ ఒక్కరూ పరారిలో ఉన్నట్టు ఎస్సై ఎ.రవీందర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఫతేపురం గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు కోళ్ల పుంజులతో బెట్టింగ్ పెట్టి ఆడుతున్నారని తెలియగా సిబ్బందితో కలిసి రైడ్ చేశామన్నారు.ఈ రైడ్ లో పట్టుబడిన వ్యక్తులు సాల్వాది రాజేష్ కుమార్,రెడ్డిపల్లి రాంప్రసాద్,ఓరుగంటి నరేష్, మంతన విజయ వెంకట నరసింహారాజులు పరారీలో ఉన్న వ్యక్తి దేవులపల్లి నరసింహ చారి గా గుర్తించమన్నారు.అలాగే వారి వద్ద నుంచి మూడు కోడిపుంజులు మరియు 13000 వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల సకల జనులు ఏకం కావాలి

### కాంగ్రెస్ యువ నాయకులు బీరవెల్లి చంద్రశేఖర్ రెడ్డి

రామన్నపేట అక్టోబర్ 20 ప్రజా జ్యోతి
కాలుష్యకారక ఆదాని గ్రూప్ అంబుజా సిమెంట్ కంపెనీని అడ్డుకోవడానికి మండలానికి చెందిన సకల జనులు ఏకం అయి అందర్నీ సమన్వయం చేసుకొని భారీగా నిరసన వ్యక్తం చేయాలని కాంగ్రెస్ యువ



నాయకుడు బీరవెల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ కాలుష్యకారక అంబుజా సిమెంట్ కంపెనీ అడ్డుకోవడంలో మీడియా కూడా ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. 23 వ తారీఖున స్వచ్ఛందంగా పనులు బంద్ చేసి దారి పొడవునా సిమెంట్ కంపెనీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి కలెక్టర్ కు మన నిరసన తెలియజేయాలి అన్నారు. మనం బాగుండాలంటే మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇలాంటి ప్రమాదకరమైన కంపెనీలకు స్థాపించకుండా కలిసికట్టుగా పోరాడాలని తెలియజేశారు. అది రావడం వల్ల మనకు ఎలాంటి ఉపయోగం లేదని నష్టాలే తప్ప లాభం లేదని వారు చెప్పే అబద్ధాలను నమ్మకూడదని ప్రలోభాలకు తలొగ్గొద్దని కోరారు. 23వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణలో గట్టిగా ప్రతిఘటించాలని ఎట్టి పరిస్థితిలోనూ కంపెనీని నిర్మించకుండా పోరాటం చేయాలని కోరారు.

## గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షులుగా కోర్ర మణికంఠ

మోతె అక్టోబర్ 20(ప్రజా జ్యోతి ):
ఆదివారం హైదరాబాద్ లో గిరిజన శక్తి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం



విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు,అన్ని జిల్లాల నాయకులు పాల్గొనడం జరిగింది, రాబోయే రోజుల్లో పూర్తి కార్యచరణ ప్రకటిస్తామని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కోర్ర శరత్ నాయక్ అన్నారు . ఈ సందర్భంగా గిరిజన శక్తి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలోని రాంపురం తండా గ్రామానికి చెందిన.కోర్ర మణికంఠకు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కోర్ర శరత్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోర్ర మణికంఠ మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చినటువంటి గిరిజన శక్తి జాతీయ అధ్యక్షులు. డాక్టర్ వెంకటేష్ కి మరియు రాష్ట్ర అధ్యక్షులు కోర్ర శరత్ నాయక్ కి. రాష్ట్ర కార్యదర్శి గుగులోతు నరేష్ నాయక్ కి గిరిజన శక్తి నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో గిరిజన శక్తిని ప్రతి మండలాలలో మరియు గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## గ్రంథాలయ చైర్మన్ గా వంగవీటి...

నడిగూడెం అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):



గ్రంథాలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన వంగవీటి రామారావును నడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు దంపతులు సన్మానించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకులకు ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని, దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులైన వంగవీటి రామారావు గారిని గుర్తించి వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం సంతోషకరమైన విషయం అని , జిల్లా గ్రంధాలయాలను తన అనుభవంతో మంచి గుర్తింపు వచ్చేలా చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు,అభివృద్ధికి మారుపేరైన, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దూర దృష్టిగల నాయకులనీ ఇటువంటి నాయకులను కలిగి ఉండటం వల్ల నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే కాదు రాష్ట్ర అభివృద్ధిలో కూడా సేవలు సేవలందించడం అభినందనీయమన్నారు.

# మరపురానిది స్నేహబంధం

గరిడేపల్లి అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):
మధురమైన స్నేహబంధం.. మరపురానిది స్నేహబంధం.. సృష్టిలో అన్నింటినీ మించి అందరినీ అలరించే బంధం స్నేహబంధం.జీవితంలో పూర్వవిద్యార్థుల అ'పూర్వ' కలయిక ఒక మరపురాని, మరువలేని అమూల్య ఘట్టం. అలాంటి అ'పూర్వ' ఘట్టానికి వేదికైంది సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (%గ్గాన్రూ%)1993-1994 బ్యాచ్ 30 ఏళ్ల క్రితం కలిసి చదివిన మిత్రులంతా ఆదివారం ఒక్కచోట చేరారు.గత మధుర జ్ఞాపకాలు,స్మృతులను 'యాది' చేసుకున్నారు. తమ నుంచి భౌతికంగా దూరమైన మిత్రులను స్మరించుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులను నేర్పిన గురువులను సత్కరించి,వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆటపాటలు, నృత్యాలతో ఉత్సాహంగా గడిపారు.ఈ అపూర్వ సమ్మేళనానికి ఎంఈఓ పానుగోత్ చత్రు నాయక్, పూర్వ ఉపాధ్యాయులు పిన్నపురెడ్డి చంద్రారెడ్డి, నలబోలు వెంకటరెడ్డి సకినాల వెంకయ్య అలుగుబెల్లి కృష్ణారెడ్డి,కొండ బిక్షపతి, కంచనపల్లి నాగేశ్వరరావు చారి,రంగారెడ్డి,అమృతా రెడ్డి, వెంకట్ లక్ష్మి,మాజీ విద్యా కమిటీ చైర్మన్



పోలిశెట్టి అంజయ్య,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగాన్ని మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై స్పందించిన బిఆర్ఎస్ శ్రేణులు...

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు....

మోతె అక్టోబర్ 20( ప్రజా జ్యోతి ):
తెలంగాణ రైతాంగాన్ని మరో సారి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు ఆధ్వర్యంలో



కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టిందని, అన్నారు వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ చేసే వరకు, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న సర్కారు... నేటికి దానిని ఇవ్వలేక చతికిల పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన 11 నెలలోనే ప్రభుత్వం చేతులెత్తేసింది అన్నారు.ఈ నిరసన ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు షేక్ జానీ పాష మాజీ సర్పంచ్ లు నూకల శ్రీనివాస్ రెడ్డి, గుండాల గంగులు, శ్యామలేటి కోటేష్, మాజీ ఎంపిటిసిలు మద్ది మధుసూదన్ రెడ్డి, పగడాల వెంకటరెడ్డి, బానోతు దేవలనాయక్, పల్సమల్సూరు, జిల్లెపల్లి ముత్తయ్య, రంగయ్య, మల్లయ్య, సుధాకర్, రమేష్, రాజు, హరి, ముంత నరేష్, రాము, నరేష్, బిక్షం, ఉపేందర్ రెడ్డి, మోదిన్ పాష, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మెయిల్ ద్వారా యువత నిరసన

రామన్నపేట అక్టోబర్ 20 ప్రజా జ్యోతి
రామన్నపేట శివారులో ఆధాని సంస్థ వారు అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేసే ఆలోచనను విరమించుకోవాలని యువత జిమెయిల్ ఈమెయిల్ ద్వారా ఆదివారంహొకాలుష్య నియంత్రణ మండలి అధికారులకు తమ నిరసనను తెలియజేయడం జరిగింది .రామన్నపేటకు చెందిన పలువురు యువకులు తమ మొబైల్ ల లో జి-మెయిల్ ఈ-మెయిల్ ద్వారా సిమెంట్ కంపెనీ ఏర్పాటు వల్ల తాము ప్రాణాంతకమైన ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడతామని, చర్మవ్యాధులకు గురవుతామని పంటలు దెబ్బ తింటాయని జీవరాసులు చనిపోతాయని నీటి కాలుష్యం శబ్ద కాలుష్యంతో తమ ప్రాంత ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికినంత కాలం జీవశ్చవాలుగాహొమిగిలిపోతామని ,కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లయితే రామన్నపేట తో పాటు కొమ్మాయిగూడెం, సిరిపురం, జనంపల్లి,హొల్లంకి, బోగారం నీర్నెంముల, లక్ష్మాపురం, మునిపంపుల, తుమ్మలగూడెం, కొత్తగూడెం,గ్రామాలకు చెందిన సుమారు 40,000 మంది ప్రజలను బ్రతికుండగానే చంపినట్లు అవుతుందని బాధాతప్త హృదయాలతో తమ ఆవేదనను ఈమెయిల్ రూపంలో పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలోహొమిర్యాల మల్లేష్, బాలగోని శివ



కుమార్, బడుగు రఘు, కల్లూరి నరేష్, ఎండి అంజద్ , బాసని రాజు,జాల అమరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

నాగారం అక్టోబర్ 20 ప్రజా జ్యోతి.
విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కోరుతూ ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మే దే మారయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఆర్టిజన్ ఉద్యోగులు



18 నుంచి 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని వారి సేవను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ కన్వీనర్ సంకేపల్లి దయాకర్ తుంగతుర్తి డివిజన్ ఉపాధ్యక్షులు నీలం సైదులు తుంగతుర్తి సెక్షన్ లీడర్ గోరోజు మల్లాచారి నాగారం సెక్షన్ లీడర్ ఇరుగు రామస్వామి తిరుమలగిరి సెక్షన్ లీడర్ లకావత్ బాలాజీ మీడియా ఇంచార్జ్ గద్దల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ గదిలో ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

చిలుకూరు అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని కవిత జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న పాలకీడు మండలం సజ్జాపురం గ్రామానికి చెందిన భీమన వినయ్, (17 ) ఇంగ్లీష్ మీడియం క్లాసులు సరిగా అర్థం కావడం లేదని పరీక్షలు సరిగా రాయలేకపోతున్నానని, పరీక్షలలో మార్కులు తక్కువగా వచ్చినాయని మనస్థాపానికి గురై హాస్టల్ గదిలో ఉరేసుకొని మ-రణించినట్లు వినయ్ తండ్రి శేఖర్ పిర్యాదు చేసినట్లు ఎస్సై రాంబాబు గౌడ్ తెలిపారు. విద్యార్థి తండ్రి భీమన శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బేస్ రాజేష్

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)



బొమ్మలరామారం మండలానికి చెందినటువంటి బేస్ రాజేష్ ( పైలట్ ) అట్లాగే డైరెక్టర్లు ధీరావత్ శ్రీనివాస్ నాయక్ (పి జి తండా ) దేశెట్టి చంద్రశేఖర్ మర్యాల వాసి నియమితులైనారు బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ శ్రీరాములు నాయక్ బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పేద కుటుంబానికి ఆర్థిక భరోసా

**-ఎంజీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకు 3000 రూపాయల ఆర్థిక సాయం**

**-ఫౌండేషన్ సభ్యులకి అభినందనలు తెలిపిన వైస్ చైర్మన్**

హుజూర్ నగర్ అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)

పట్టణ పరిధిలోని 3 వ వార్డు కు చెందిన కనితి నాగచారి, లక్ష్మాచారి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబ అవసరాలు నిమిత్తం ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్ (ఎం జి ఎఫ్ )వారి సహకారంతో నెలకి రూ 3000 ఆర్థిక సహాయాన్ని బ్రాంచ్ మేనేజర్ నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలలో



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతినెల 3000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 36000 అందిస్తున్నామని తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి వారిని అభినందించారు.కార్యక్రమం లో గంజి శివ నంద్యాల వెంకట్ రెడ్డి గంగారబోయిన రాధిక వి ఎస్ ఎన్ చార్యులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి.

మునగాల అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం బరకతి గూడెం గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డికి అదే గ్రామానికి చెందిన గౌడ సంఘ కుల సంఘ సభ్యులు గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో గౌడ కుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వపరంగా ఆర్డిఓ తో మాట్లాడి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటానని గౌడ కుల సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు మండవ రంజిత్, మండల రాములు గౌడ్ ,మండవ వెంకన్న, మండల శ్రీను, ముప్పాళ్ళ సత్యనారాయణ, కాసాని ఎల్లయ్య, రెడ్డి మల్ల రాములు, గుండు నవీన్, మండవ శంకర్, మండవ లింగరాజు, మండవ నరేష్, మరియు ఇతర గౌడ కులస్తులు పాల్గొన్నారు.



# ఆలేరులో రాస్తారోకో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

### రాస్తారోకో లో పాల్గొన్న బిఆరెస్ నాయకులు

ఆలేరు,అక్టోబర్20(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న రైతులకు రైతుబంధు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని,ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని,రుణమాఫీ అయిన రైతులకు వెంటనే పెట్టుబడి సహాయం అందించాలని అన్నారు.రుణమాఫీ పై రేషన్ కార్డు , ఐటీ, ఇతర వంటి ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చెయ్యాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని.అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, మాజీ ఎంపిపి కాసగల్ల అనసూయ,బీఆర్ ఎస్



మాజీ సర్పంచులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాంప్రసాద్,కౌన్సిలర్లు రాములు, నర్సింహులు, నాయకులు మహేందర్, వెంకటేష్, ఆనందం, అశోక్, రామన్, ఉప్పలయ్య.తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా అమలు చేసేవరకు రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

హుజూర్ నగర్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు కారుకి 7500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ వానకాలం సీజన్లో ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండా ఎగ్గొట్టాలని చూస్తున్న



తీరుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన లో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 రూపాయలు గాని, రెండు లక్షల రుణమాఫీని అమలు చేయకుండా రైతు నోట్లో మన్ను కొట్టిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసాపై క్యాబినెట్ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకుని రైతుబంధు పథకం అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు కమిటీ రిపోర్ట్ ఇవ్వకపోగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వానకాలం రైతు భరోసా ఇవ్వలేమని అనడం రైతులను మోసం చేయడమే అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కపట ప్రేమ అర్థం అయిపోయింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు వరకు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రైతాంగం పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎటువంటి షరతులు లేకుండా అన్ని వర్గాల వారికి రైతు భరోసాను, రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్యాబినెట్ ఉప సంఘం పేరుతో కాలయాపన చేస్తే రైతుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదు అన్నారు. మూసి నది సుందరీకరణకు 1,50,000 కోట్లు ఖర్చు చేస్తానంటున్న ముఖ్యమంత్రికి రైతు భరోసా కింద ఎకరాకు 7500 రూపాయలు ఇవ్వడానికి, రైతుల రెండు లక్షల రుణమాఫీ చేయడానికి మనసు ఎందుకు ఒప్పుటం లేదన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఇంకో పది రోజుల్లో పంటలు కోతకు వస్తున్నప్పటికీ ఇప్పటి వరకు వ్యవసాయ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి గాని, వ్యవసాయ శాఖ మంత్రి గాని కనీసం సమీక్ష నిర్వహించ పోవటం చాలా బాధాకరం అన్నారు. రైతులు పండించిన దొడ్డు వడ్ల తో పాటు అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ చికూరి రాజారావు, మాజీ సర్పంచులు అన్నెం శిరీషకొండారెడ్డి, కీత జయమ్మ ధనమూర్తి, పల్లె నాగిరెడ్డి, గల్లా సైదులు, ములకలపల్లి రాంబాబు, సారెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గువ్వల వీరన్న, నంది రెడ్డి సైదిరెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు సుందరయ్య, బాల సైదులు, మట్టా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేపల్లి వీరబాబు, కర్నే నాగరాజు, లక్క వెంకన్న, శివ సత్యనారాయణ, కష్టాల రామకృష్ణ, కృష్ణమోహన్, మట్టయ్య, నాగేశ్వరరావు, కిరణ్, లక్ష్మణ్, రాము, దగడ గోపి, మేరీగా సాయి, గొబ్బి రాము, శ్రీనివాస చారి, తమ్మిశెట్టి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన

మఠంపల్లి అక్టోబర్ 20 ప్రజా జ్యోతి

మండల కేంద్రంలో ఈ వానాకాలం రైతు భరోసా లేదంటూ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారంగా ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు మరియు రైతులతో కలిసి నిరసన, కాంగ్రెస్ ప్రభుత్వం శవయాత్రను ఊరేగింపుగా నిర్వహించి చౌరస్తాలో దగ్ధం చేసి,రైతు భరోసా ఇవ్వలేని చేతగాని రేవంత్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ రైతుల నోట్లో మట్టి కొట్టే పరిస్థితి వచ్చిందని విత్తనాల సమయంలో వేయాల్సిన రైతు భరోసా పొలాల కోతలకు వచ్చిన ఇంతవరకు రైతు భరోసా లేదని ప్రతి కింటాకు 500 బోనస్ లేదు పూర్తి రైతు రుణమాఫీ ఇంతవరకు



జరగలేదని తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పి సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. అదేవిధంగా అధికారం కోసం రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని మాయ మాటలు చెప్పి తీరా గద్దెనెక్కాక రైతు భరోసాను పక్కనపెట్టి రోజుకో మాట మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు,మాజీ ఎంపీటీసీ కుందూరు వెంకటరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూక్య అశోక్ నాయక్,మాజీ సర్పంచులు టిక్య నాయక్,వెంకటరెడ్డి,కోటా నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్య, పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## మట్టపల్లి లో ఘనంగా రాచకొండ వంశవృక్ష ఆత్మీయ సమ్మేళనం

మఠంపల్లి అక్టోబర్ 20 ప్రజా జ్యోతి

మండలంలోని మట్టపల్లి మహా క్షేత్రంలో గల ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో ఆదివారం నేరేడుచర్ల పట్టణానికి చెందిన



రాచకొండ వీరయ్య లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వంశ వృక్ష ఆత్మీయ సమ్మేళని ఇతర రాష్ట్రాలు,దేశాలు నుంచి వచ్చి ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు.వీరికి ముగ్గురు కొడుకులు నలుగురు బిడ్డలు కాగా ఇప్పటివరకు 411 మంది సంతానం ఉన్నారు.వీరందరూ ఒకే వేదిక పై కలుసుకొని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు.బంధుమిత్రులు కుటుంబ సభ్యులు రాకతో ఈ ఆత్మీయ సమ్మేలో ఒక పండగ వాతావరణం నెలకొంది, అలాగే ఒకే వేదికపై అందరు కలుసుకోవడం శుభతరుణమని కుటుంబ సభ్యులంతా కలిసి ఒకే వేదికపై ఉండడం ఆనంద కళాలతో జరిగింద అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):

2009-10 విద్యాసంవత్సరంలో 10 వ తరగతి చదివిన పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు



ఆదివారం స్థానిక సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులు ఉపేందర్,డీవీఆర్,రఘు, మధుసూధన్,జనార్ధన్,శ్రీను,ఎల్లయ్య,నాగరాజులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.పులువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు.బ్యాచ్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన లొడంగి హరీష్,చందుపట్ల శివశంకర్,రేగుల ఉపేందర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గీత కార్మికుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి)

బొమ్మగాని ధర్మ బిక్షం నాయకత్వంలో ఏర్పడిన గీతా పరివార్ల సంఘం ఎన్నో హక్కులను సాధించి పెట్టిందని తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాలకూరి బాబు అన్నారు. ఆదివారం పట్టణం లోని కాటమయ్య గుడి వద్ద గీతా పనివాళ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బెల్లంకొండ చిరంజీవి గీతా పనివాళ్ల సంఘం జెండాను



ఆవిష్కరించారు. అనంతరం పాలకూరి బాబు మాట్లాడుతూ వేలంపాట విధానం, త్రివిధ పన్నులు రద్దు,టిసిఎస్, టిపిటిల ఏర్పాటు దగ్గర నుంచి గీతా కార్మికుల ఎక్స్గ్రేషియా, తాటి,ఈత చెట్ల పెంపకానికి 5 ఎకరాల భూమి, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ తదితర హక్కులను గీతా పనివాళ్ల సంఘం సాధించిందని తెలిపారు. గీత వృత్తిదారుల సంక్షేమం కోసం కోట్ల రూపాయల కేటాయించి వృత్తికి రక్షణ కల్పించాలని కోరారు. 50 సంవత్సరాలు పూర్తి అయిన గీతా కార్మికులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వలపుదాసూ కృష్ణ, సోమగాని రామ్మూర్తి, బత్తిని మల్లయ్య, చెనగాని సైదులు, బత్తిని సత్యనారాయణ, చెనగాని సత్యనారాయణ, పుట్ట నరసింహారావు, పుట్ట గోవింద్, దొంతగాని చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే.

మునగాల అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం బరాకతి గూడెంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునగాల మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మాట్లాడుతూ ఐకెపి కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు కొన్ని రకాల విధులు పాటించాలని అన్నారు. మునగాల మండల వ్యాప్తంగా ఎనిమిది ఐకెపి కేంద్రాలను ప్రారంభించామని, వాటిలో ఏడు ఐకెపి కేంద్రాలలో సన్న రకం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని ఒక్క ఐకెపి కేంద్రంలో లావు రకం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ఐకెపి కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులు సన్నరకం దాన్యం 14% మ్యాచరు ఉండాలని, లావు రకం దాన్యం తీసుకువచ్చే రైతులు 17% మ్యాచరు ఉండేలా చూసుకోవాలని ఇలా మ్యాచరు ఉన్నట్లయితే బస్తాకు 500 రూపాయలు ప్రభుత్వం అదనంగా చెల్లిస్తుందని ఆయన అన్నారు. వెంటనే స్పందించిన రైతులు ఇది వర్షాకాలం కావున 14 శాతం మ్యాచరు రావడానికి కష్టమవుతుందని వెంటనే మాచర్ శాతాన్ని మార్చాలని ఎమ్మెల్యే కు తెలపడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల మండలం ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ,వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మునగాల గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి



శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, బరాకతి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సామెల్, మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు, స్టాలిన్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, కొండా రామాంజి, గుండు నాగేశ్వరరావు, కొంపల్లి వీరబాబు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

# మఠంపల్లి మండలంలో వరుసగా బైక్ చోరీలు.

### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం మాత్రం శూన్యం.

మఠంపల్లి అక్టోబర్ 20 ప్రజా జ్యోతి



మఠంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కొంతకాలంగా వరుసగా బైక్ దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 20 రోజుల క్రితం మఠంపల్లి మండల కేంద్రంలోని అల్లిపురం గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి గ్రామ శివారులోని పొలం పక్కన ఉంచిన బైక్ చోరీకి గురి అయింది.పది రోజుల క్రితం అదే మఠంపల్లి మండలం లోని సుల్తాన్ పురం గ్రామానికి చెందిన భూక్య నరసింహా అనే రైతు బండిని సుల్తాన్ పురం ఎన్సీఎల్ మధ్యలో పొలం పక్కన రోడ్డు దగ్గర పార్కింగ్ చేయగా పట్టపగలే బైక్ చోరీ చేశారు.బైక్ చోరీలకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మట్టపల్లి లో మురళి అనే వ్యక్తి ఇంటి ముందు ఉంచిన బైక్ ని కూడా అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు బైక్ ఎత్తుకొని పోయారు.అప్పుడు కూడా మఠంపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ నెల రోజుల వ్యవధిలోనే అధిక మొత్తంలో బండ్లు మఠంపల్లి మండలంలోనే దొంగతనాలకు గురికావడం మండల ప్రజలకు భయాందోళనకు గురిచేస్తుంది. ఇకనైనా పోలీస్ ఉన్నతాధికారులు బైక్ చోరీల గురించి ప్రత్యేక దృష్టి పెట్టి,బైక్ చోరీలకు గురి కాకుండా ఏ ఇతర వాహనాలు కూడా చోరీలకు గురికాకుండా చూడాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు పోలీసు వారిని కోరుతున్నారు.

# రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ రాస్తారోకో...

నాంపల్లి,అక్టోబర్,20(ప్రజా జ్యోతి): వానాకాలం రైతుబంధు నిలిపివేతను, రుణమాఫీ అమలులో జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతులకు ఎకరానికి రూ.15వేలు చొప్పున మూడు పంటలకు రైతు భరోసా కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు వానాకాలం పంటలకు రైతులకు రైతుబంధు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును దుయ్యబట్టారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలంతా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నక్క చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు కడారి శ్రీశైలం యాదవ్,పోగుల వెంకట్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బెల్ది సత్తయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామాంజనేయులు, మాజీ సర్పంచులు బాసిపాక రాములు,సభావత్ సర్దార్ నాయక్, బుషిపాక నగేష్,పల్సా సైదులు గౌడ్,బొట్టు జగన్,ఒంటెద్దు సత్తి రెడ్డి,భాషా నాయక్,కర్నాటి లింగుస్వామి, గంజి సంజీవ, గ్రామ శాఖ అధ్యక్షులు




శ్రీశైలం, రామేశ్వర్ రావు,శ్రీనివాస్, పూదరి యాదయ్య,పచ్చిపాలు ఆంజనేయులు, చంద్రయ్య,జగన్,గోపాల్ రావు, నాగరాజు,సైదులు,ఏడుకొండల్,సత్యనారాయణ, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

అడ్డగూడూర్ అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) అడ్డగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు



కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని వానకాల సీజన్ రైతు భరోసా ఇవ్వనని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం విడ్డూరమని ఈ కార్యక్రమంలో తెలియజేశారు ప్రతి ఎకరానికి 15000 రూపాయలు రైతు భరోసా ఇవ్వాలని కౌలు రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని భూమిలేని నిరుపేద ఉపాధి కూలీలకు ఏడాదికి 12000 ఇస్తామని చెప్పి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రజలను మోసం చేసిందని తెలియజేశారు అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏది కూడా ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఈ కార్యక్రమంలో తెలియజేశారు బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని నిరసన కార్యక్రమంలో భాగంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ సత్యం గౌడ్ లింగాల అశోక్ కుమార్ మందుల కిరణ్ బాలెంలా అరవింద్ వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు